జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com




గురువారం | 1-1-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 554 పేజీలు: 4 వెల : రూ.7

# హ్యాపీ న్యూ ఇయర్

* 2026కు స్వాగతం.. 2025కు బైబై
* కుర్రకారులతో పల్లె, పట్టణం సందడి
* స్వీట్ షాపులు, బేకరీలు, బిర్యానీ సెంటర్లు కిటకిట
* పువ్వులు, బొకే దుకాణాలు కళకళ
* ఇళ్ల ముందు రంగవల్లులు
* దేవాలయాల్లో పూజలు.. చర్చిల్లో ప్రార్థనలు

శ్రీకాకుళం, డిసెంబర్ 31 (వార్త): నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ శ్రీకాకుళం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు బుధవారం సందడి చేశారు. 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూనే 2026 సంవత్సరానికి స్వాగతం పలికారు. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు బాణసంచా కాలుస్తూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత నినాదాలు చేశారు. చిన్న పెద్దా తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలలో మునిగితేలారు. కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరికి శుభం జరగాలని ఆకాంక్షిస్తూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బుధవారం అర్ధరాత్రి నుంచి పలు ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. కేకులు కట్ చేసేందుకు ఉత్సాహపడ్డారు. దీంతో స్వీట్ షాపులు కిటకిటలాడాయి. మిత్రు లకు, సహచరులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు బొకేలు ఇచ్చేందుకు పూల దుకాణాలకు బారులుదీరారు.













జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం



## న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు తప్పనిసరి

**-రెండు రోజుల పాటు నిరంతర నిఘా**

**-మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్**



**మందస, డిసెంబరు 31(వార్త):** న్యూఇయర్ వేడుకల్లో ప్రజలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని మందస ఎస్ఐ కె.కృష?ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు లోబడి కొత్త ఆంగ్ల సంవత్సర వేడుకలుల జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఎవరైనా మద్యం సేవించి, వాహనాలు నడిపినా.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ఇబ్బందికరమైన పరిస్థితులు సృష్టిస్తే.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లు వాహనాలు నడపవద్దని, మద్యం సేవించి, రేస్ డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్కు ఇబ్బంది కలిగించవద్దని హితవు పలికారు. నిబంధనలు కాదని, వాహనాలు నడిపితే కేసులతో పాటు వాహనాలను కూడా సీజ్ చేస్తామన్నారు. అనుమతిలేకుండా డీజేలు, పెద్దపెద్ద ధ్వనులు చేస్తే.. వారిపై కేసులతో పాటు డీజేలను సీజ్ చేస్తామన్నారు. ప్రజలంతా నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని.. ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



**మందస, డిసెంబరు 31(వార్త):** ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని మహేంద్ర ఆటో యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మందస మహేంద్ర ఆటో యూనియన్ ప్రత్యేక సమావేశం మందసలోని శ్రీవాసుదేవ ఆలయం పక్కన జరిగింది. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలు ఎక్కువయ్యాయన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా రాయితీలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వారు చర్చించారు. అనంతరం నూతన కార్యక్రమం ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా రేగి సాయి, కార్యదర్శిగా మల్లారెడ్డి మోహన్, స్టీరింగ్ కమిటీలో మువ్వ గోపాలు, తమ్మినేని చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కంచి బెహరా, మహేంద్ర ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## టెన్నికాయిట్ ఛాంపియన్లకు అభినందనలు



**పలాస, డిసెంబరు 31 (వార్త):** కేరళ రాష్ట్రం కాసరగార్డ్ జిల్లా, త్రిపుర పూర్‌లో డిసెంబరు 22 నుంచి 26 తేదీలలో జరిగిన 37వ సబ్ జూనియర్ బాల బాలికల టెన్నికాయిట్ పోటీల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలాస క్రీడాకారులు కోరికాన జయంత్ బాలుర టీం ఛాంపియన్షిప్‌లో తృతీయ స్థానం, వ్యక్తిగత డబుల్స్‌లో తృతీయ స్థానం, నెయ్యిల దివ్య బాలికల టీం ఛాంపియన్షిప్‌లో తృతీయ స్థానం, వ్యక్తిగత మిక్స్ డబుల్స్‌లో ద్వితీయ స్థానం సాధించారు. క్రీడాకారులకు బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆ క్రీడాకారులతో పాటు వారి తల్లులను సన్మానించారు. క్రీడాకారుల విజయంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు పి.తవిటయ్యను ఉపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి.రవి కుమార్, క్రీడా ప్రోత్సాహకులు మల్లా భద్రయ్య, ఉపాధ్యాయులు ఆర్.రాజ్యలక్ష్మి, పి.కృష్ణారావు, ఆర్. సోమేశ్వరరావు, జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లా సంతోష్ కుమార్, కార్యదర్శి సూడియా వెంకట జోగారావు, పాఠశాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు బి.శంకర్రావు, ఆర్.శ్రీనివాసరావులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల తనిఖీ



**జలుమూరు, డిసెంబరు 31 (వార్త):** జలుమూరు మండలం అక్కురాడ పంచాయతీ లచ్చన్నపేట గ్రామంలో చేపట్టిన పారిశుధ్య పనులను డిప్యూటీ ఎంపీడీఓ ఉమా మహేశ్వరి బుధవారం పరిశీలించారు. డీపీవో ఆదేశాల మేరకు గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులతో కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, పూడికలను తొలగింపజేశారు. అలాగే కొళాయిలు, బావుల పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రజలు పారిశుధ్యంపై బాధ్యతగా వ్యవహరించాలని డిప్యూటీ ఎంపీడీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి




**సారవకోట, డిసెంబరు 31 (వార్త):** పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు మరింత బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సారవకోట ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు సూచించారు. బుధవారం మండలంలోని కొమ్మువలసలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, గ్రామాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పంచాయతీలను అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పంచాయతీ నిధులను సద్వినియోగం చేస్తూ పారిశుధ్యం, గ్రామాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందితే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు.

## ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యం

**జలుమూరు, డిసెంబరు 31 (వార్త):** విద్యలో ఆసక్తితో, ఇష్టపడి చదివితే తప్పకుండా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంఈఓలు బమ్మిడి మాధవరావు, ఎం.వి.ఆర్.ఎస్. ప్రసాదరావు తెలిపారు. బుధవారం ఉదయం జలుమూరు మండలం అచ్యుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న స్టడీ అవర్స్‌ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎంఈఓలు, పరీక్షలకు సమగ్ర ప్రణాళికతో సిద్ధం కావాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ చదవాలని, సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను వెంటనే అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. నిరంతర సాధన, క్రమబద్ధమైన అధ్యయనం, స్వీయ విశ్వాసం ఉంటే మంచి ఫలితాలు సాధించడం సులభమని పేర్కొన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని చేరుకునేలా శ్రమించాలని ఎంఈఓలు పిలుపునిచ్చారు.




# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే రీసర్వే

**-ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి**



**పోలాకి, డిసెంబరు 31 (వార్త):** భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం భూముల రీసర్వే ప్రక్రియను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. బుధవారం పోలాకి మండలం మబగాం గ్రామంలో నిర్వహించిన భూముల రీసర్వే అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాల తప్పుడు విధానాల కారణంగా ఒకరి భూమి మరొకరి పేరుపై నమోదు కావడం, భూహక్కు పత్రాలలో సర్వే నెంబర్లు తేడాగా ఉండడం వంటి అనేక సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఇలాంటి సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు వెబ్లాండ్ విధానం ద్వారా భూముల రీసర్వే చేపట్టి, రైతుల ఈ-కేవైసీ నమోదు అనంతరం రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలతో నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను జనవరి 2వ తేదీ నుంచి అందజేయనున్నట్లు తెలిపారు. భూముల రీసర్వే ద్వారా నిజమైన భూ హక్కుదారులను కచ్చితంగా గుర్తించి, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రైతులతో కలిసి భూముల రీసర్వే ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాయ రవి, ధర్మాన అమ్మనాయుడు, తహశీల్దార్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే బడుగులకు భరోసా



**మెళియాపుట్టి, డిసెంబరు 31(వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి భరోసా అని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మెలియపుట్టి మండలంలో గల మాకనాపల్లి గ్రామంలో బుధవారం నాడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు అమలు తదితర వాటితో పాటు గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రజలకు తెలియపరిచారు.

అలాగే రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరుతాయన్నారు. గ్రామంలో నున్న లిఫ్ట్ ఇరిగేషన్ పాతబడి పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని వ్యాధి స్థానంలో కొత్తగా లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, అలాగే గ్రామంలో ఉన్న రక్షిత మంచినీటి పథకం స్థానంలో కొత్త స్కీము మంజూరు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బహుభాషా నాటకోత్సవాల్లో 'కన్నీటి బ్రతుకు'కు బెస్ట్ ప్రొడక్షన్

**-డాక్టర్ కుమార్‌నాయక్‌కు ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అవార్డు -అభినందనలు తెలిపిన కళాకారులు**



**మందస, డిసెంబరు 31(వార్త):** డాక్టర్ కుమార్ నాయక్ నాటకరంగంలో మరోసారి తన ప్రతిభ చూపారు. మందస మండలంలోని బొగాబంద గ్రామానికి చెందిన ఆయన కళారంగంలో ప్రవేశించి, అంచలంచెలుగా ఎదుగుతూ సినిమా ఛాన్సులు కూడా కొట్టేశారు. నాటకరంగంపై ఉన్న మక్కువతో ఆయన నటిస్తూ రాణిస్తున్నారు. ఇటీవల ఒడిషాలో జరిగిన నాటక పోటీల్లో డాక్టర్ కుమార్ నాయక్ ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా అవార్డును కైవసం చేసుకున్నారు. స్వాగత ప్రోగ్రెసివ్ డ్రామా ఆర్గనైజేషన్ 35వ రంగ మహోత్సవ వార్షికోత్సవం సందర్భంగా ఒడియా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో గంజాం కళాపరిషత్ బరంపురంలో బహు బాషా నాటకోత్సవాలు ఘనంగా ముగిశాయని నటుడు కుమార్ నాయక్ తెలిపారు. జార?ండ్ రాష్ట్రం నుండి హిందీ నాటకం లుహోరే నేహి, ఒడిస్సా రాష్ట్రం నుండి ఒడియా నాటకం చంద్రా దిత్యా, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం నుండి బెంగాలీ నాటకం సొంకొల్పో, ఆంధ్రప్రదేశ్ నుండి తెలుగు నాటకం కన్నీటి బ్రతుకు, మహారాష్ట్ర నుంచి మరాఠీ నాటకం కయకల్పి, తమిళనాడు రాష్ట్రం నుండి తమిళ్ నాటకం సురభి నాటికలు ప్రదర్శించబడ్డాయని తెలిపారు.

కన్నీటి బ్రతుకు నాటకం ఉత్తమ ప్రొడక్షన్ గా ఎంపికై, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా డాక్టర్ కుమార్ నాయక్ కు దక్కింది. బిడ్డలకు ఆస్తులు, అంతస్తులు, సంపాదించి పెట్టిన తల్లిదండ్రులు చరమాంకంలో బిడ్డలకు భారంగా మారి, వృద్ధాశ్రమాల వైపు అడుగులేస్తున్న ఘట్టాలను కళ్ళకు అద్దినట్టుగా ప్రదర్శించారు.

సుహానీ క్రియేషన్స్ అధినేత డాక్టర్ తిరుపతిసాహు దర్శకత్వంలో డాక్టర్ నల్లసురేష్ చౌదరి, డాక్టర్ కుమార్ నాయక్, డాక్టర్ నల్ల తిరుపతిసాహూ, నల్ల నీలకంఠ, నల్ల గోవిందరాజు, నల్ల నాగేశ్వరరావు, నల్ల సుజాత, దీపక్ ప్రధాన్ , రజనీ నహక్ నటించగా సంగీత దర్శకులుగా రమేష్ చంద్ర సాయి, బి.శంకర్, కురగౌడ వ్యవహరించారు. ఒడిషాలో తెలుగు నాటకం ఎంతో గుర్తింపు పొందగా ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా డాక్టర్ కుమార్ నాయక్ అవార్డు గెలుచుకోవడంతో కళాకారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# పలాసను జిల్లాగా ప్రకటించాలి

**- నూతన సంవత్సర వేడుకలకు'**

**'దువ్వాడ " శిబిరం సర్వం సిద్ధం**

**- వందలాది మందికి అల్పాహారం ఏర్పాట్లు**

**పలాస, డిసెంబరు 31 (వార్త):** పలాస జిల్లా కేంద్రంగా ప్రకటించాలంటూ, నూతన సంవత్సరం సందర్భంగా ప్రముఖ న్యాయవాది, పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ ( బాబా) నివాసం న్యూ ఇయర్ వేడుకలకు సర్వం సిద్ధం చేశారు. వేదిక ప్రాంగణం సందడితో కళకళలాడనుంది. పలాస నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాటు చేయడంతో పాటు వందలాది మందికి అల్పాహారం సౌకర్యం కల్పించనున్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని దువ్వాడ శ్రీధర్ ( బాబా) ఒక ప్రకటన విడుదల చేస్తూ కొత్త ఏడాదిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, 2026 లో ప్రతి ఒక్కరికి ఆషిరిడి సాయిబాబా అనుగ్రహం సంపూర?ంగా లభించాలని అభిలాషించారు. ఈ నూతన సంవత్సరంలో కొత్త ఆశలు , అవకాశాలు, సరికొత్త ఆనందాలతో, పాడి పంటలు సమృద్ధిగా పండి, తద్వారా అందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. పలాస నియోజకవర్గ ప్రజలకు దువ్వాడ శ్రీధర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చే ఏడాదిలోనైనా పలాసను జిల్లా కేంద్రం చేయాలని, అందుకు ప్రజా గొంతుగా పోరాట ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి నుంచి అన్ని వర్గాల ప్రజలు, రాజకీయాలకు అతీతంగా వివిధ స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులు, వ్యాపారులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు, కర్షకులు, యువత, మహిళలు పలాస జిల్లా కేంద్రాన్ని ప్రభుత్వం ప్రకటించే వరకు సంపూర? మద్దతునివ్వాలని దువ్వాడ శ్రీధర్ ( బాబా) కోరారు.



## అప్ గ్రేడ్ హైస్కూల్స్‌కు బోధనేతర సిబ్బందిని కేటాయించండి



**పలాస, డిసెంబరు 31 (వార్త):** అప్ గ్రేడ్ హైస్కూల్ లకు బోధనేతర సిబ్బందిని కేటాయించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్టీఎ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినాన చందనరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పలాస మండలం పర్యటనలో బాగంగా మొగిలిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విష?మూర్తి తో కలసి మాట్లాడారు. పాఠశాలలు అప్ గ్రేడ్ చేసిన ప్రధానోపాధ్యాయుల పోస్టు మంజూరు చేయకపోవడం శోచనీయం అన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి బోధనకు పరిమితం చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు అందించవచ్చునన్నారు. అనంతరం యునియన్ క్యాలెండర్ లను ఆవిష్కరించారు. తమ సంఘం బలోపేతానికి ఉపాధ్యాయలందరూ సహకరించాలన్నారు. ఉపాధ్యాయు సమస్యలు పరిష్కరించడంలో తమ సంఘం ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తమ్మినాన చందనరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష?మూర్తి, జుత్తు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం



**పలాస, డిసెంబరు 31 (వార్త):** విద్యుత్ సరఫరాకు శుక్రవారం అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పలాస డివిజన్ జి.యజ్ఞేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఆ రోజు ఉదయం 10:00 గం.ల నుండి మధ్యాహ్నం 12:00 గం. వరకు 33/11 కేవీ పలాస, సబ్ స్టేషన్, పరిధిలో అన్ని 11కేవి ఫీడర్ లో లైన్స్ మరమ్మత్తులతో విద్యుత్ నిలిపివేస్తామని చెప్పారు. మొగలిపాడు, శ్రీనివాసనగర్ (పలాస), ఉద్యపురం, పలాస తాసిల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం ఏరియా, శాసనం, ఉల్లాసపేట, పురుషోత్తపురం, వాసుదేవ పేట, ఎస్బిఐ ఏరియా, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, బత్తులవీధి, పెద్దవీధి, బద్దిపోలమ్మ గుడి ఏరియా, టోల్ గెట్, కరెంట్ ఆఫీస్ నుంచి ఇందిరాగాంధీ బొమ్మ నుంచి హరిశంకర్ సినిమా హల్ వరకు, (కేటీ రోడ్డు), సాయినగర్, వివేకానదా కాలనీ, శివాజీ నగర్, సుడికొండ ఏరియా, రోటరీ నగర్, ఐటి రోడ్ లేబర్ కాలనీ , జీజ్ కాలేజీ రోడ్,మున్సిపాల్ ఆఫీస్ ఏరియా, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం విద్యుత్తు ఏఈ నాగభూషణ రావు తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## 2 నుంచి కొత్త పాస్ పుస్తకాల పంపిణీ



**నరసన్నపేట, డిసెంబరు 31 (వార్త):** నరసన్నపేట మండలంలో భూముల రీసర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జనవరి 2వ తేదీ నుంచి పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. జనవరి 2 నుంచి 9వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి, అర్హులైన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తామని పేర్కొన్నారు. భూ హక్కుల స్పష్టత కోసం చేపట్టిన రీసర్వే ప్రక్రియ అనంతరం రూపొందించిన ఈ పాస్ పుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే రైతులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసిన తరువాత మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయబడతాయని స్పష్టం చేశారు. రైతులు అవసరమైన పత్రాలతో సదస్సులకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు.

## దేవదాయ స్థలాల పరిశీలన



**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధిలో గల దేవదాయ శాఖకు సంబంధించిన ఖాళీ స్థలాలతో పాటు , ఆ శాఖకు చెందిన స్థలాల్లో ఉన్న 40 షాపులను ఆర్డీఓ జి.వెంకటేష్ పరిశీలించారు. బుధవారం ఆయన పాత బస్టాండ్ జంక్షన్నుండి మార్కెట్ జంక్షన్ వరకు, గోర్జి వీధిలో గల ఎండోమెంట్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దేవదాయ స్థలాలు. షాపులను దేవదాయ సీసీ బలివాడ ప్రసాదరావుతో కలిసి పరిశీలించామని, పూర్తి నివేదిక కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ వెంకటరావు, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

## 2 నుంచి గ్రామాల్లో భూ రీ సర్వే సదస్సులు

**సోంపేట, డిసెంబరు 31(వార్త):** సోంపేట మండలంలో ఇప్పటివరకు రీ సర్వే జరిగిన గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను జనవరి రెండు నుంచి ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు పంపిణీ చేయనున్నట్లు తహసిల్దారు బి.అప్పలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. రీ సర్వే పూర్తయిన 19 గ్రామాలలో 6293 మంది రైతులకు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రెండు నుంచి తొమ్మిది వరకు గ్రామ సభలు నిర్వహిస్తామని చెప్పారు. 2న బుసభద్ర, జింకీభద్ర, జె.పొత్తంగి, మూడున తురక శాసనం, అనంతపురం గ్రామాల్లోనూ, ఐదున రాణిగం, రాజాం, ఉప్పలం, 6న పుత్రకొండ, జగతికేశపురం గ్రామాల్లోనూ, 7న కొర్లాం, పద్మనాభపురం, విక్రమ్‌పురం, సుంకిడి గ్రామాల్లోనూ, 8న బారువ, గొల్లగండి గ్రామాల్లోనూ, 9న పలాసపురం, లక్కవరం సోంపేట గ్రామాల్లోనూ గ్రామసభలు జరుగుతాయని షెడ్యూల్ విడుదల చేశారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 3న హరిపురంలో హిందూ సమ్మేళనం

**మందస, డిసెంబరు 31(వార్త):** హిందూ సమ్మేళనం ఈ నెల మూడున హరిపురంలో గల దత్తాత్రేయ ఆశ్రమంలో నిర్వహించబడుతుందని హిందూ సమ్మేళనం కార్యనిర్వహణ సమితి(హరిపురం) ప్రతినిధులు చెప్పారు. రట్టి రోడ్డులో గల ఈ ఆశ్రమంలో ఉదయం 10 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, ముఖ్య అతిథిగా వ్యాపారవేత్త నెమలపుర్తి శ్రీధర్, విశిష్ట అతిథిగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మార్పు వెంకటేశం, మహిళా వక్తగా అధ్యాపకురాలు మజ్జి గౌతమి, ముఖ్యవక్తగా విభాగ్ సంపర్క్ ప్రముఖ్, ఉపాధ్యాయుడు కిశోర్‌కుమార్ పాత్రో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి ఆత్మ, ప్రాణం హిందూ ధర్మం, హిందూ సంస్కృతి, హిందూ సమాజం. అటువంటి హిందూ సమాజాన్ని చైతన్య వంతం చేసి సమైక్యపరచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్యస్వాస్) 1925లో ప్రారంభించారన్నారు. ఈ 100 సంవత్సరాల నిరంతర కృషిని, మన సఫల కార్యాన్ని ఒకసారి సింహావలోకనం చేసుకుంటూ, భవిష్యత్ సాధనా మార్గాన్ని దర్శిస్తూ ఈ మహత్కార్యంలో హిందూ బంధువులందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేశామన్నారు. మనమంతా హిందువులం అనే భావనతో కలిగి జీవించినప్పుడే దేశాన్నీ, ధర్మాన్ని ఆలయాలను, ఆడబిడ్డలను మనం కాపాడుకోగలమని, మన సమాజంలో 5 మార్పులను (పంచ పరివర్తనలను) సాధిద్దామన్నారు. కుటుంబ వ్యవస్థను, జీవన విలువలను కాపాడుకుందాం, సమాజంలో సమరసతను నిర్మాణం చేద్దాం, పర్యావరణ పరిరక్షణ చేద్దాం, స్వదేశీ వస్తువులనే కొందాం, పౌర నియమాలను పాటిద్దామని వారు పిలుపునిచ్చారు. ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు, ప్రజలు, స్థానికులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# జనావాసాల మద్యం, మాంసం దుకాణాలా..?

### -తొలగించండి
### -కౌన్సిల్ సమావేశంలో ఇచ్ఛాపురం మున్సిపాల్టీ వైస్ చైర్‌పర్సన్ స్వర్ణమణి డిమాండ్

**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాల్టీ పరిధిలో గల నివాస గృహాలున్న ప్రాంతంలో ఇటీవల పలు చికెన్, మటన్ షాపులను ఏర్పాటు చేశారు. దీంతో దుర్వాసనకు ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు. ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటారా..ఎలా అనుమతి ఇచ్చారని మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ లాభాల స్వర్ణమణి అధికారులును నిలదీశారు. వెంటనే షాపులు తొలగించి, వేరే చోట వ్యాపారాలు చేసుకొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు.






దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటే వెంటనే షాపులు తొలగించి, వేరే చోట వ్యాపారాలు చేసుకొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం జరిగింది. అజెండాలో పొందిపరిచిన 8 అంశాలపై చర్చ జరగ్గా 7 అంశాలకు ఆమోదం తెలిపారు. మరో అంశం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాపుల అద్దెల బకాయిలపై చర్చ జరిగింది.

షాపింగ్ కాంప్లెక్స్‌లో షాపుల లీజుదారులు అద్దె బకాయిలు చెల్లించాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినా పూర్తిస్థాయిలో ఎవరూ చెల్లించలేదని, షాపు లీజులు రద్దు చేస్తూ, లీజుదారులు బకాయిలు కోర్టు ద్వారా రాబట్టుటకు, షాపులను బహిరంగ వేలం వేయుటకు కౌన్సిల్ ఆమోదం కోరారు. లక్షల్లో బకాయిలు ఉంటే అధికారులు ఏమి చేస్తు న్నారని 9వ వార్డు కౌన్సిలర్ బి.జగన్ అధికారులను ప్రశ్నించారు. స్పందించిన కమిషనర్, మేనేజర్.. నోటీసులు ఇచ్చినా స్పందించకపోవటంతో కౌన్సిల్ ఆమోదంతో కోర్టు నుంచి వసూలు చేయడానికి నిర్ణయించామని తెలిపారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ షాపు లీజుదారులకు మరో నెల అవకాశం ఇవ్వాలని సూచించారు. దీంతో ఈ అంశాన్ని వాయిదా వేశారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఎరువుల స్టాక్ రిజిస్టర్ల తనిఖీ



**జలుమూరు, డిసెంబరు 31 (వార్త):** చల్లవానిపేటలోని మన గ్రోమోర్ ఎరువుల షాపులో ఉన్న స్టాక్ రిజిస్టర్లను మండల వ్యవసాయ అధికారి రవికుమార్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందరరేగా షాపులో ఉన్న ఎరువుల నిల్వలు, రికార్డులు పరస్పరం సరిపోయినట్లు ఆయన తెలిపారు. షాపు యాజమానులు అధిక ధరలకు ఎరువులు విక్రయించినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో రవికుమార్ హెచ్చరించారు. రబీ కాలంలో రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. రబీ సీజన్‌లో ఆర్ఎస్కేల ద్వారా 170 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ షాపుల ద్వారా 250 మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రైతులకు అవసరమైనంత ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎరువుల కొరతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ షాప్ యాజమాని విశ్వనాథం సహా ఇతరులు పాల్గొన్నారు.

## శాంతియుతస్త్రఇవ వేడుకలు జరుపుకోవాలి

**నరసన్నపేట, డిసెంబరు 31 (వార్త):** నూతన సంవత్సర ప్రారంభం సందరరేగా డిసెంబర్ 31న నిర్వహించే వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాసరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం నరసన్నపేట సర్కిల్ పోలీస్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, నూతన సంవత్సర సంబరాల పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం, బైక్‌లపై ప్రమాదకర విన్యాసాలు చేయడం, సైలెన్సర్లు తొలగించి శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలను నియంత్రించేందుకు ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ఎక్కడైనా వేడుకలు నిర్వహించాలనుకుంటే ముందుగా పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఆహ్లాదకరమైన వాతావరణంలో సంతోషంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరుతూ సీఐ ఎం. శ్రీనివాసరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



## ముందస్తు న్యూ ఇయర్ వేడుకలు



**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఇచ్ఛాపురం నందు కెనరా బ్యాంకు వద్ద సమావేశ మందిరంలో క్రిస్టియన్ సోదరులు పాస్టర్స్, బ్రదర్స్ తో కలసి 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రాబోయే సంవత్సరంలో నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో సహోదర భావంతో మెలగాలని కోరుకుంటూ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ ఎలీయా, భీమ్ బేహారా, ఆనంద్, సుందర్‌రాజ్, పాల్, శేఖర్, సలేం,మురళి, జాషువా, శ్రీను, ఏసుదాస్, బ్రదర్ పి.విజయ్‌కుమార్, సీడప్ మాజీ చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, దేవరాజు, ఇచ్ఛాపురం క్రిస్టియన్ సహోదరులు నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఏడాది మరింత మెరుగైన పాలన

**ఇచ్ఛాపురం,** కొత్త ఏడాది లో ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో మరింత మెరుగైన పాలన అందుతుందని జిల్లా బీజేపీ ట్రేడ్ సెల్ కన్వీనర్ జి, సాయి కామేష్ ఆకాంక్షించారు. మోదీ భారతదేశం నాయకత్వం ప్రపంచ దేశానికి విశ్వగురువుగా ప్రతి దేశం భారతదేశం వైపు చూస్తోందని, భారతదేశంలోఏ ఐ టెక్నాలజీ మరియు సూపర్ చిప్స్ సృష్టించబడ్డాయని, భారతదేశం ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మారిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బిజెపి సంకీర్ణ ప్రభుత్వం నాయకత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, టిడిపి-జనసేన-టిడిపి సంకీర్ణ ప్రభుత్వం ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని మరియు సంక్షేమ పథకాలు ప్రతి పౌరుడికి అందుతున్నాయని, యువతకు ఎంఎన్‌సి టెక్నాలజీ కంపెనీల పెట్టుబడులపై ఉద్యోగ అవకాశాలను సృష్టించడం ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని. ఆంధ్రప్రదేశ్ పౌరులకు, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు, ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షల తెలియజేసారు.



## ఇంటర్ జీవితంలో విద్యా వారధి

**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** ఇంటర్ మీడియాట్ విద్య విద్యార్థులు జీవితంలో ఉన్నత మరియు డిగ్రీ చదువులకు వారధి లాంటిదని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ ఉలాల భారతి దివ్య, కమిషనర్ రమేశ్, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శి లు పత్రి తవిటయ్య, నందిగామ కోటి, కౌన్సిలర్లు ఆసి లీలా రాణి, కాళ్ల దిలీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణభారతిలో న్యూ ఇయర్ వేడుకలు



**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** ఇచ్ఛాపురంలోని స్వర? భారతి విద్యాసంస్థల ప్రాంగణంలో ముందస్తు నూతన సంవ త్సవ వేడుకలు మరియు స్వర? భారతి విద్యాసంస్థల కో-ఆర్డినేటర్ చాట్ల. మహేశ్వరి రెడ్డి జన్మదిన వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈసంధర్మంగా స్వర? భారతి విద్యాసంస్థలు అధ్యక్షులు చాట్ల. తులసి దాస్ రెడ్డి నూతన సంవత్సరంతో అందరికి విజయాలు కలగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో స్వర? భారతి హైస్కూల్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్, స్వర? భారతి జూనిరియల్ కళాశాల ప్రిన్సిపాల్ జయప్రకాష్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ సందిప్ పాల్గొన్నారు . కార్యక్రమంలో ఏ ఎం సి మాజీ చైర్ పర్సన్ చాట్ల సుజాత పాల్గొన్నారు.

## రబీ పంటలకు ఎరువులు సిద్ధం



**సోంపేట, డిసెంబరు 31(వార్త):** ప్రస్తుత రబీ సీజన్లో సోంపేట మండలంలో ఆరుతడి పంటలైన వేరుశనగ అలాగే టమాటా క్యాబేజీ కాలీఫ్లవర్ మొదలైన పంటలకు అవసరమైన ఎరువులను కొర్లాంలో గల అధికృత డీలర్ వద్ద అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి బి నరసింహమూర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎరువులను పరిశీలించారు. డిఏపి ఎరువు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 2నుంచి 9వరకు రీసర్వే గ్రామసభలు

**మందస, డిసెంబరు 31(వార్త):** రీసర్వే జరుపబడిన రెవెన్యూ గ్రామాల్లో జనవరి రెండు నుంచి 9వరకు గ్రామసభలు నిర్వహించబడతాయని మందస తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ చెప్పారు. రెండున రాధాకృష?పురం, పుచ్చపాడు, బాలాజీపురం, గోవిందపురం, మూడున కొత్తపల్లి, ముకుందపురం, బాలిగాం, వీరభద్ర 5న రంగనాథపురం, లింబుగాం, బహడపల్లి, లక్ష్మీపురం, 6న సరియాపల్లి, అల్లిమెరక, దున్నవూరు, రంగనాథపురం (యూఐ), 7న మందస, ఉమాగిరి, డిమిరియా, జిల్లుండ, 8న పాతకమలాపురం, మధ్య, అచ్యుతాపురం, 9న కొండలోగాం, ఛత్రపురం, ఇఛాపురం(యూఐ), టుబ్బూరు, మందవూరులలో గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. రీసర్వే పూర్తైన గ్రామాలలో పాత భూహక్కు పత్రాల(బీహెచ్పీఎస్) స్థానంలో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు(పీపీబీస్) పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రీసర్వే పూర్తైన గ్రామాలలో రెవెన్యూ గ్రామ సభల ద్వారా 2,54,218 కొత్త పట్టాదారు పాస్పుస్తకాలు పంపిణి చేయబడతాయని పేర్కొన్నారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నంతో మాత్రమే ముద్రించబడి, ఎటువంటి రాజకీయ పార్టీ పేర్లు, లోగోలు లేకుండా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.



## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**మందస, డిసెంబరు 31(వార్త):** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని పలువురు నాయకులు అన్నారు. మందస మండలంలోని పలు గ్రామాల్లో వారు ఎన్టీఆర్ పింఛను భరోసా పథకం కింద నగదును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్లు పెంచడం జరిగిందని, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువు తదితర లబ్ధిదారులకు ఈ పథకం ఎంతగానో ఆదుకుంటోందన్నారు. ప్రతీ నెలా క్రమం తప్పకుండా పింఛన్లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పంపిణీ చేస్తున్నామన్నారు. లొహరిబంద పంచాయతీలోని గొల్లలపాలేం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దాసరి తాతారావు, హరిపురంలో టీడీపీ నాయకుడు సింగుపురం వెంకట్, బీజేపీ నాయకులు కొంచాడ సురేష్ కుమార్, సొండిపూడిలో టీడీపీ నాయకులు యానాది వాసుదేవు, సీహెచ్ వెంకటరమణ తదితరులు సచివాలయం సిబ్బందితో కలసి పింఛన్లును లబ్ధిదారులకు అందజేశారు.



## ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**నరసన్నపేట, డిసెంబరు 31 (వార్త):** నూతన సంవత్సరం సందరరేగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. బుధవారం నరసన్నపేట మండలం మాకివలస గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన స్వయంగా లబ్ధిదారుల చేతికి పింఛన్లు అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు సమయానికి అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

పండుగ వాతావరణంలో పింఛన్లను ముందుగానే అందించడం ద్వారా లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో భరోసా నింపుతున్నాయని, భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# వైభవంగా 'కన్నె స్వాముల' పూజ



**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** ఇచ్ఛాపురంలోని ప్రసిద్ధ అయ్యప్ప స్వామి పంచాయతన ఆలయంలో బుధవారం కన్నే స్వాములతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మణి గురుస్వామి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల దీక్షలో ఉన్న కన్న స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆశీకృష? గురుస్వామి పర్యవేక్షణలో కొనసాగింది. పెందుర్తి వాస్తవ్యులు, కనకదుర్గ ఆలయ అర్చకులు అయిన దార్లపూడి సీతారామ శర్మ శిష్యబృందం ఈ పూజలో పాల్గొన్నారు. సీతారామ శర్మ శిష్యులు అయ్యప్ప స్వామికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, భక్తి సంకీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మికమయం చేశారు. మొదటిసారి మాల ధరించిన కన్నె స్వాములకు దీక్షా నియమాలపై గురుస్వాములు దిశానిర్దేశం చేశారు. స్వామికి జరిగిన అష్టోత్తర శతనామావళి, పడిపూజ మరియు హారతి కార్యక్రమాల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణతో ఇచ్ఛాపురం పురవీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక గురుస్వాములు మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ



**నరసన్నపేట, డిసెంబరు 31 (వార్త):** నూతన సంవత్సర పండుగ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్టీఆర్ పింఛన్ భరోసా పథకం కింద లబ్ధిదారులకు పింఛన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేశారు. సాధారణంగా ప్రతి నెల మొదటి తేదీన పింఛన్లు అందజేయడం జరుగుతుండగా, జనవరి నెల మొదటి రోజు పండుగ కావడంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు డిసెంబర్ 31, 2025న పింఛన్లను లబ్ధిదారుల ఇంటికే వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమం నరసన్నపేట పట్టణంలోని గాంధీనగర్ మూడు వీధులు, ప్రశాంత్‌నగర్ కాలనీ, మార్కెట్ పాత బస్టాండ్ ప్రాంతాల్లో నిర్వహించారు. ముఖ్యంగా రెండు నెలలుగా పింఛన్ తీసుకోలేని లబ్ధిదారులకు, అలాగే 108 సంవత్సరాల శతాధిక వృద్ధురాలికి సైతం ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష?ం నాయుడు, బలగ ప్రహర్ష, చిగిలిపల్లి ఆనందరావు, సచివాలయ సిబ్బంది పాల్గొని పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని వారు తెలిపారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సరికొత్త ఆలోచనలు, ఆశయాలు.. లక్ష్యాలతో ముందుకు సాగాలి

**-ప్రముఖ సామాజికవేత్త జుత్తు తాతారావు**



**పలాస, డిసెంబరు 31 (వార్త):** నూతన సంవత్సరం 2026 ప్రజలందరికీ ఆనందాల సంవత్సరం కావాలని ప్రముఖ సామాజికవేత్త జుత్తు తాతారావు ఆకాంక్షించారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గడచిన సంవత్సరపు అనుభవాలు, జ్ఞాపకాలతో నూతన ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతన ఏడాదిలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు, మహిళలు, యువత తదితర అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని, అభివృద్ధి బాటలో నడవాలని ఆయన అభిలాషించారు. భగవంతుడి దయ, ప్రజల సహకారంతో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధితో పాటు పలాస నియోజకవర్గం ప్రగతి పథంలో పయనించాలని జుత్తు తాతారావు ఆకాంక్షించారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం

**-అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**-పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, డిసెంబరు 31 (వార్త):** కూటమి ప్రభుత్వాన్ని ఎనమ్మకంతో ఎన్నికల్లో గెలిపించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. పలాస టిడిపి పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు నియోజవర్గ ప్రజలకు తెలిపారు. 2025 వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2026 వ సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ కొత్త సంవత్సరంలో అడుగు పెట్టబోతున్నాం. ఈ 18 నెలల్లో కూటమి ప్రభుత్వ శాసన సభ్యురాలుగా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ అభివ ృద్ధి పథకాలు అదేవిధంగా మా పలాసాకి మేము ఇచ్చిన హామీల్ని ఎలా అమలు చేస్తున్నామో, మా పలాసా ప్రజలకు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజలకు కూడా చెప్పాల్సిన బాధ్యత ఉంది కాబట్టి మీ ముందుకు వచ్చాను. 18 నెలలుగా ఏ ప్రభుత్వం కూడా అమలు చేయలేనన్ని సంక్షేమ అభివ ృద్ధి పథకాలతో ఎన్నికల ముందు మీకు చెప్పినట్టుగానే డబల్ ఇంజన్ సర్కారు స్పీడ్ తో ఆంధ్ర రాష్ట్రంలో అభివ ృద్ధి సంక్షేమ పథకాలని ముందుకు తీసుకెళ్తున్నాం. సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తామన్న మాట మీద నిల్చొని, మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయనకు తోడుగా డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్, యువ నాయకులైన నారా లోకేష్, బీజేపీ పెద్దల సహకారంతో 18 నెలలకు ముందు ఏ నమ్మకంతో అయితే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ నమ్మకాన్ని నూటికి నూరు శాతం నిరూపించుకుంటూ ముందుకు వెళ్ళాం. ముఖ్యంగా ఈ 18 నెలలుగా ఇచ్చిన హామీలని నూటికి నూరు శాతం అమలు చేయడంతో పాటు అనేక కొత్త సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల్లో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి దగ్గరవుతూ ముందుకు వెళు న్నారు చంద్రబాబు నాయుడు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ తో పాటు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతన్నలకి ఊరట, మహిళలకి ఇచ్చిన ఉచిత బస్సు పథకం, తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ పెన్షన్లు, పేదవాడికి ఐదు రూపాయలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు, ఇవన్నీ ఇచ్చిన మాట ప్రకారం 18 నెలల్లోనే చేసి చూపించిన ఘనత మా కూటమి ప్రభుత్వానిది. ఇదొక్కటే కాదు, ఎన్నికల్లో ఇవ్వని అనేక సంక్షేమ పథకాలు మీ ముందుకు తీసుకొచ్చాం. ఆటో సోదరులకు సంవత్సరానికి 15,000 కింద వారికి సహకారంతో పాటు ఉచిత బస్సు పథకం, వారు ఎక్కడైనా పెన్షన్ తీసుకునే అవకాశం, ఆశా వర్కర్లకి వాళ్ళ గ్రాడ్యుయిటీ పెంచు పెంపడంతో పాటు గత ఐదు సంవత్సరాలుగా ఏదైతే మైనర్ ఇరిగేషన్ ని, మేజర్ ఇరిగేషన్ ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి రైతులకి ఏడిపించిందో, ఆ మేజర్ మైనర్ ఇరిగేషన్లని ముందుకు తీసుకెళ్తూ రైతన్నలకి సాగునీరుని అందిస్తున్నాం. ప్రతి ఒక్క పల్లెల్లో కూడా పంచాయతీరాజ్ మినిస్టర్‌గా ఎప్పుడైతే ఆయన బాధ్యత తీసుకున్నారో, ఎన్ఆర్జీఎస్ కింద ఎన్ని వందల కోట్లు, వేల కోట్లు రోడ్లు అయ్యాయో మాకు తెలుసు. పలాసలో 18 నెలల్లో 140 కోట్ల ఎన్ఆర్జిఎస్ రోడ్లు పూర్తి చేశాం. కళ్ళకి కనిపిస్తుంది. గత ప్రభుత్వాల లాగా మీట నొక్కి కబుర్లు చెప్పలేదు. కళ్ళకి కనిపిస్తున్న అభివ ృద్ధిని, మేము మీకు చూపిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మా పలాస ఎన్నికల్లో ఏ పనులైతే పూర్తి చేస్తానని హామీ ఇచ్చానో, ఆ కిడ్నీ హాస్పిటల్ కి పరికరాలు సమకూర్చడంతో పాటు ప్రభుత్వం నుంచి 9 కోట్లు రీసెంట్ గా పరికరాలకు మళ్ళీ తీసుకొచ్చామని అన్నారు. డయాలసిస్ పేషెంట్లకు ఊరటగా కంపెనీల సహకారంతో, ఎన్ఆర్ఐ ఫ్రెండ్స్ సహకారంతో దాదాపు 10 డయాలసిస్ యూనిట్లు తీసుకురాగలిగాం. ఆర్ఓబిని రాష్ట్ర కేంద్ర మంత్రి సహకారంతో పూర్తి చేస్తున్నాం. ఇచ్చిన హామీలను పలాసాకు కూడా 100కి 90% పూర్తి చేశాం. ఏ మంచి నీటినైతే గత మంత్రి తీసుకురాలేకపోయారో, సాగునీరును ఐదు సంవత్సరాలుగా ఆ సాగునీరు ఇదే అధికారుల సహకారంతో తీసుకురాగలుగుతున్నాం. ఒకటి కాదు, రెండు కాదు, చెప్తే నిజంగా 18 నెలల్లో ఇన్ని రకాలుగా మేము సంక్షేమ పథకాలు చేశాము అనడానికి కూటం ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గర్వపడుతున్నాను. ముఖ్యంగా ఒక నూతన ఎమ్మెల్యేగా, మొదటిసారి ఎమ్మెల్యేగా, నా పలాసాకి ఒక మహిళా ఎమ్మెల్యేగా ఇన్ని రకాల అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలని ముందుకు తీసుకెళ్లడానికి నాకు సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మా యువ నాయకులు నారా లోకేష్ కి, బీజేపీ ప్రభుత్వానికి, ముఖ్యంగా నా మీద నమ్మకంతో నాకు ఓట్లు వేసి గెలిపించి, శిరీషమ్మ అభివ ృద్ధి చేస్తుందని నమ్మిన నా



పలాస ప్రజానీకానికి నా గెలుపులోని మనసూర్తిగా భాగస్వామ్యమైన తెలుగుదేశం కుటుంబ సభ్యులకు, జనసేన సోదరులకు, బీజేపీ పెద్దలకు, మీ అందరూ అందించిన సహకారం వల్లే ఇన్ని రకాల కార్యక్రమాలు చేయగలుగుతున్నానని అన్నారు. 2026లో మరింత ఉత్సాహంగా మరిన్ని కార్యక్రమాలతో అభివ ృద్ధి పథంలో పలాస దూసుకుపోతుందనే విధంగా మీ అందరి సహకారంతో ముందుకు వెళ్తానని మీకు మాట ఇస్తూ మీరు అందించిన సహకారానికి మీ అందరికీ ధన్యవాదాలని అన్నారు. మీ అందరికీ కూడా 2026వ సంవత్సరానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు.

## కంపోస్ట్ కాలనీ.. ఇకపై చంద్రన్న కాలనీ

- ఇళ్ల పట్టాలతో పూర్తి హక్కులు
- జీఓ 30తో పేదల సొంతింటి కల సాకారం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**శ్రీకాకుళం, డిసెంబర్ 31 (వార్త):** ఏళ్ల తరబడి ఇళ్లు నిర్మించుకుని, పన్నులు కడుతున్నా.. ఆ నివాసాలపై ఎటువంటి హక్కులు లేక ఇబ్బందులు పడు తున్న పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో జీఓ నెం.30 ప్రకారం క్రమబద్ధీకరించిన ఇళ్ల పట్టాలను మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కంపోస్ట్ కాలనీ పేరును 'చంద్రన్న కాలనీ'గా మారుస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి పూర్తి అధికారాలు కల్పించేలా యువనేత లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆయన సహకారంతోనే జీఓ 30 తీసుకువచ్చామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న ఈ పథకాన్ని శ్రీకాకుళం జిల్లాలో అధికారుల కృషి వల్ల తొలిసారిగా గ్రౌండ్ లెవల్‌లో విజయవంతం చేశామన్నారు. గత ప్రభుత్వం భూ సమస్యలను జటిలం చేసిందని, ప్రస్తుతం రెవెన్యూ సర్వే ద్వారా వాటిని పరిష్కరిస్తున్నామని మంత్రి తెలిపారు. సూర్య మహల్ నుండి పెద్దపాడు వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా సాగుతున్నాయని, మరిన్ని రోడ్లను విస్తరించి శ్రీకాకుళం మాస్టర్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రథసప్తమి వేడుకలను ఏడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. గతేడాది ఫిబ్రవరిలో జీఓ వచ్చినప్పటికీ, ఆర్డీవో, ఎమ్మెల్యేల సమన్వయంతో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి పట్టాల పంపిణీ చేపట్టిన మొదటి కార్యక్రమం ఇదేనన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించామని, నగరంలోని మరికొన్ని కాలనీలకు కూడా ఈ పద్ధతిలో పట్టాలు అందజేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. 175 మందికి డీకేటీ పట్టాలు ఇచ్చామని, దీనివల్ల 40 ఏళ్లుగా పన్నులు కడుతున్న వారికి నేడు ఆస్తిపై పూర్తి హక్కు లభించిందని తెలిపారు. అలాగే శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.4.12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 20 అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి అధికారికంగా ప్రారంభించగా మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నగరాభివృద్ధి అనేది ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వార్డులో సమతుల్య అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజలకు రోజువారీ ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. పనులన్నీ గడువు లోపే పూర్తిచేసి, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అధికారులు బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ నగర ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. బలగ, బావాజీ తోట చిట్టివారి తోట, ఫజుల్‌బేగ్‌పేట, గుజరాతీపేట, పీఎన్ కాలనీ, సత్యనగర్, సోడా లేఅవుట్, వరం కాలనీ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, ట్యాంక్‌బండ్ అభివృద్ధి పనులు ఈ సందర్భంగా చేపట్టారు. కార్పొరేషన్ ప్రత్యేక అధికారి స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద రావు, ఇంజనీరింగ్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల మాయలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి

**పలాస, డిసెంబరు31 (వార్త):** సైబర్ నేరగాళ్ల మాయలోపడి రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి తన బ్యాంక్ ఖాతాను ఖాళీ చేయించుకున్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. వివరాల్లోకి వెళితే.. పలాస రోటరీనగర్‌లో నివాసముంటున్న రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి దువ్వాడ షణ్ముఖరావు అనే వ్యక్తికి మార్చి నెలలో సైబర్ నేరగాళు ్ళ వీడియో కాల్ చేసి తాము పోలీసులమని, హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో మీ ఫోన్ నంబర్ ఉందని, దీనికి సంబంధించిన కొంతమంది ముద్దాయిలను అరెస్ట్ చేశామని, అతని అకౌంట్ నుండి మీ అకౌంట్‌కు డబ్బులు అంది ఉన్నాయని, మీ బ్యాంక్ ఖాతా పుస్తకం తోపాటు ఆధార్ కార్డ్ చూపించాలని, కోరగా భయానికి గురైన షణ్ముఖరావు వీడియో కాల్ ద్వారా వివరాలు చూపించారు. 2వ రోజు తిరిగి మళ్లీ సైబర్ కేటుగాళ్లు కాల్ చేసి తాము సిబిఐ అధికారులమని, మిమ్మల్ని అరెస్ట్ చేసేందుకు అరెస్ట్ వారెంట్ ఉందని తెలిపారు. అరెస్ట్ కాకుండా ఉండాలంటే అడిగిన సొమ్ము చెల్లించాలని కోరగా భయోత్పాతానికి గురైన బాధితుడు కొంత నగదును పంపించాడు. మరలా పలుమార్లు నేరగాళ్లు ఫోన్ చేసి డిమాండ్ చేయగా సుమారు పలు దఫాలుగా 2 నెలలు కాల వ్యవధిలో ఎల్.ఐ.సి బాండ్స్, భార్యా పిల్లల బంగారు ఆభరణాలను అమ్మగా వచ్చిన డబ్బును 1 కోటి 31లక్షల 85 వేల రూపాయలను సైబర్ నేరగాళ్లకు చెందిన వివిధ బ్యాంక్ అకౌంట్ నంబర్లకు పంపినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులకు చెప్తే తన పరువు ఎక్కడ పోతుందోనన్న భయంతోనే ఇంతజరిగినా పోలీసులకు తెలియజేయలేదని కానీ, మళ్లీ ఈమధ్యనే ఫోన్ చేసి మీరు చెల్లించిన డబ్బుకు ఇన్కమ్ టాక్స్ కట్టాలని, కొంత డబ్బును పంపించాలని డిమాండ్ చేయడంతో బాధితుడు దిక్కుతోచని పరిస్థితిలో పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు తన బంధువుల సహాయంతో కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కాశీబుగ్గ సి.ఐ వై.రామకృష్ణ తెలిపారు. కేసు నమోదు చేసుకున్న కాశీబుగ్గ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై సిఐ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ కు రెస్పాన్డ్ అయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని, అటువంటి కాల్స్ వస్తే తమకు నేరుగా తెలియజేయాలని సీఐ సూచించారు.

## శభాష్ పోలీస్..!

**-కేవలం రెండు గంటల్లో**

**బాలికను తల్లి వద్దకు చేర్చిన పోలీసులు**



**పలాస, డిసెంబరు 31(వార్త):** కాశీబుగ్గ పట్టణానికి చెందిన లల్లిప్రియ నాయక్ అనే బాలిక స్థానిక పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలకు వెళ్లనని ఇంట్లో మారాం చేసిందని తల్లి తెలిపింది. దీంతో తల్లి అనీషా నాయక్ మందలించడంతో బాలిక ఇంటినుంచి వెళ్ళిపోయిందని, ఎంత వెతికినా బాలిక జాడ తెలీకపోవడంతో తల్లి అనీషా నాయక్ కాశీబుగ్గ పోలీసులకు ఆశ్రయించింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తక్షణమే స్పందించిన సీఐ రామక ృష? ఆదేశాలు మేరకు రెండు బ ృందాలుగా ఏర్పడిన పోలీసులు కేవలం రెండు గంటల్లో బాలిక ఆచూకిని కనిపెట్టి బాలికను ఆమె తల్లి వద్దకు చేర్చారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే అనుగ్రహ భాష్యం



**పలాస, డిసెంబరు 31(వార్త):** ఆధ్యాత్మిక చింతనతోనే అనుగ్రహ భాష్యం పొందుతారని పరమపూజ్య స్వామి సుహితనందజీ మహారాజ్ (వైస్ ప్రెసిడెంట్ అఫ్ మఠం మిషన్, బేలుర్) రామకృష్ణ అన్నారు. బుధ వారం శ్రీ వివేకానంద రామకృష్ణ సేవా సంఘం కాశీబుగ్గకు సాయం కాలం 4 గంటలకు సందర్శించారు. అనుగ్రహ భాష్యం అంటే దైవిక గురువులు లేదా ఆచార్యులు భక్తులకు, సమాజానికి అందించే దివ్య ఆశీ స్సులు, ఆధ్యాత్మిక సందేశాలు. ఇది హిందూ సంప్రదాయంలో గురు పరంపరలో ముఖ్యమైనదని, శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వాములు, కాంచి మహాస్వాములు వంటి మహానుభావులు ద్వారా తెలపబడు తుందని చెప్పారు.

ఈ కార్యక్రమంనకు భక్తులు, దీక్షితులు, పుంప్రము ఖులు హాజరై స్వామీజీ వారి అనుగ్రహ భాష్యం, దివ్య ఆశీస్సులు పొంరి.మహారాజ్ తో పాటు విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్నం, కలకత్తా మొదలగు రామకృష్ణ మిషన్ ల నుండి మహారాజ్ కూడా విచ్చేసి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలోప్రెసిడెంట్ కె. ఢిల్లేశ్వరరావు, సెక్రటరీ కె.పాపారావు, అసిస్టెంట్ సెక్రటరీ మర్రి. లక్ష్మణరావు, ఐ.కృష్ణా రావు (వైస్ ప్రెసిడెంట్), కె భాస్కర్ బెహరా (ట్రెజరర్) ప్రసాద్ (కన్వీనర్), పూతిక ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానభారతిలో నూతన సంవత్సర వేడుకలు



**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** జ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సెక్రటరీ సీఈవో జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వివిధ తరగ తుల విద్యార్థులు ఏర్పాటు చేసిన కేకులను జోహార్ ఖాన్ కట్ చేసి ఉపా ధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. విద్యార్థులు ఎల్లప్పుడు నూతనంగా లక్ష్యాలు ఏర్పాటు చేసు కుని.. వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. అనుకున్న విజయా లు సాధిస్తూ, తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్ కుమార్, ట్రాన్స్పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను చిన్నారులతో ముందస్తుగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి.కె. నాయుడు ప్రీ-ప్రైమరీ విద్యారుల చేసి కేకను కట్ చేయించి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియచేసుకున్నారు. అనంతరం చిన్నారులంతా సాంస్కతోక కార్యక్రమాల్లో పాల్గొని ఎంతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాలున్నారు.అలాగే మండలం ఈదుపురం గ్రామం చెందిన హంగర్ బెహరా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిత్, యంగిచ్, సీమాంచల, ప్రేమో, బెహరా యూత్, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణం పరిశీలించిన ఎంపీపీ



**సోంపేట, డిసెంబరు 31(వార్త):** ఎంపీపీ డాక్టర్ నిమ్మాన దాసు జింకీభద్ర గ్రామంలో శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయ పునర్నిర్మాణాన్ని బుధవారం పరిశీలించారు. ప్రఖ్యాతిగాంచిన ఈ ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు అందరూ ఐక్యతగా పునర్నిర్మాణం భారీ స్థాయిలో చేపట్టేందుకు నిర?యించి పనులు చేపడుతున్న విషయం తెలిసిందే. చురుగ్గా సాగుతున్న నిర్మాణ పనులను డాక్టర్ దాస్ పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పడాల నరేష్, బత్తుల షణ్ముఖరావు, తామాడ దిలీప్, రంగోయి కోదండరావు, తెలుకల కార్తీక్, బత్తుల వీరభద్రరావు, ఎర్ర లింగరాజు, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**ఇచ్ఛాపురం, డిసెంబరు 31(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి 15వ వార్డులో కొత్తగా స్పౌజ్ పెన్షన్ నెయ్యిల పార్వతి కి శాంక్షన్ అయ్యింది. కమీషనర్ రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో, వార్డ్ ఇంచార్జి నందిగామ కోటేశ్వరరావు, నందిగామ సరస్వతి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ కొండా శంకర్ రేడ్డి, కోరాయి ధర్మరాజు, నీలపు వెంకటరెడ్డి, సచివాలయం సిబ్బంది, జీనా, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు. నీలపు పుట్టుగలో ఎన్ టి ఆర్ భరోసా పించన్లు పంపిణీ కార్యక్రమం లో దక్కత కామేశ్వరరావు, మోహనరావు, ఈశ్వర్, జయరాం, ధర్మరాజు, మహేష్ ఇతర పెద్దలు పాల్గొన్నారు.బాలక ృష? పురం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ,సర్పంచ్ కుమారి, లోహిదాస్, జగ్గయ్య, రామోజీ, మనోజ్, డిల్లీరావు , వెంకటరావు, నందిని, తదితరులు పాల్గొన్నారు. కోట తరినమ్మ కు పది వేల రూపాయలు డయాల్ సిస్ పెన్షన్ మరియుకోట పున్నమ్మ స్పౌజ్ పెన్షన్ నాలుగు వేలరూపాయలు ఈ రెండు కొత్త పెన్షన్ లు అందజేశారు.

## దేవాలయ దొంగతనాల కేసులో ముగ్గురు అరెస్ట్



**శ్రీకాకుళం, డిసెంబర్31 (వార్త):** దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలాకి ఎస్ఐ రంజిత్ అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి బంగారు, వెండి ఆభరణాలు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నరసన్నపేట సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్ఐ పలు వివరాలను వెల్లడించారు. చెవ్వురి శేఖర్, మోతె జీవరత్నం, చింతాడ మధు గ్రామాల్లో తిరుగుతూ స్క్రాప్ సామాన్లు కొనుగోలు చేసి వాటిని అమ్ముకుంటూ జీవనం సాగించేవారు. ఈ క్రమంలో గ్రామాల చివర ఉన్న దేవాలయాలను గమనిస్తూ, తాళాలు పగలగొట్టి బంగారు, వెండి ఆభరణాలను చోరీ చేసేవారన్నారు. పోలాకి మండలం తెల్లవానిపేట గ్రామంలోని అసిరితల్లి ఆలయం, గుప్పెడుపేటలోని నీలమ్మ తల్లి ఆలయం, రెహమాన్‌పురంలోని అమ్మవారి ఆలయం, శివరాంపురంలోని అసిరితల్లి ఆలయం, మబగాం కాలనీలోని చెన్నమ్మ తల్లి ఆలయం, నౌపడలోని రామాలయం, సంతబొమ్మాళిలోని అమ్మవారి ఆలయం, పలాసలోని అమ్మవారి ఆలయం, నరసన్నపేటలోని అమ్మవారి ఆలయం , సారవకోటలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో మొత్తం కలిపి 28 గ్రాముల బంగారు శతమానాలు, 175 గ్రాముల వెండి ఆభరణాలు దొంగతనం చేసినట్లు గుర్తించారు. వీరు వనవిష్ణుపురంలోని ఆలయంలో దొంగతనం చేయడానికి వెళ్తుండగా కచ్చితమైన సమాచారం మేరకు మాటు వేసి పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. నేరానికి ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు.

## 86.950 కిలోల గంజాయి స్వాధీనం

**ఇచ్ఛాపురం:** ఇచ్ఛాపురం ఎల్.సి గేట్ సమీపంలో ఓ వ్యక్తి కారులో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు తెలిపారు. అతడి నుంచి గంజాయితో పాటు మొబైల్ ఫోన్, కారు సీజ్ చేశామన్నారు. ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లా, బరంపురం పట్టణానికి చెందిన ప్రఫుల్ల కుమార్ ఆప్టింగు డ్రైవర్‌గా పనిచేస్తూ, తన ఆర్థిక ఇబ్బందుల కారణంగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్టు గుర్తించామన్నారు. ఒడిశా రాష్ట్రంలోని మోహన ప్రాంతానికి చెందిన గుమిగుడ ప్రాంతంలో నివసిస్తున్న ప్రశాంత్ నాయక్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి, విజయనగరంలో హిమాంషు శేఖర్ మజి (మహుద, గంజాం జిల్లా)కు అప్పగించేందుకు కారులో తీసుకువెళుతుండగా ఎస్ఐ ఎం.ముకుందరావు పట్టుకున్నారన్నారు. కేసు నమోదు చేశామన్నారు.

## నేత్రదానంతో ఇద్దరికి పునర్జన్మ



**శ్రీకాకుళం, డిసెంబర్ 31(వార్త):** శ్రీకాకుళం నగరానికి చెందిన ఇద్దరు వృద్ధులు మరణానంతరం నేత్రదానం చేసి మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు. బావాజీ తోటకు చెం దిన వడిగి భానుమతి (79), ఎల్బీఎస్ కాలనీకి చెంది న లాడి చంద్రభూషణరావు (75) బుధవారం మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యుల అంగీకారంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ప్రతినిధులు కార్నియాలను సేకరించి, విశాఖలోని ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మో హనరావు దాతల కుటుంబాలను అభినందిస్తూ.. అంధత్వ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. నేత్రదానం చేయదలచిన వారు 78426 99321 నంబరును సంప్రదించాలని కోరారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546